## విజయవాడ వరద బాధితులకు నింద్ర సుధాకర్ లక్ష రూపాయల విరాళం

**శ్రీ కాళహస్తి - పెన్ పవర్, జనవరి 15.**

విజయవాడ వరద బాధితుల సహాయార్థం శ్రీకాళహస్తి శాసనసభ్యులు బొజ్జల వెంకట సుధీర్ రెడ్డి కి నింద్ర సుధాకర్ ఒక లక్ష రూపాయల చెక్కును అందజేశారు. అలాగే శ్రీకాళహస్తి లాడ్జ్ అసోసియేషన్ తరపున 1,50,000 చెక్కును అందజేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే బొజ్జల సుధీర్ రెడ్డి మాట్లాడుతూ వరద బాధితులకు లక్ష రూపాయల విరాళం అందించిన నింద్ర సుధాకర్ ను మరియు శ్రీ కాళహస్తి లాడ్జ్ అసోషియేషన్ నిర్వహకులను అభినందించారు. ఈ కార్యక్రమంలో మార్కెట్ యార్డ్ మాజీ చైర్మన్ రంగినేని చెంచయ్య నాయుడు,నింద్ర సుధాకర్ తదితరులు పాల్గొన్నారు.



# పెన్ పవర్

నెల్లూరు | తిరుపతి | చిత్తూరు

## అప్పుడు చెప్పాం... ఇప్పుడు చేసి చూపుతున్నాం

### ఆగిన అభివృద్ధి పనులన్నింటికి కూటమి ప్రభుత్వంతో తిరిగి మహర్దశ

### ఆరు నెలలలో జరిగిన అభివృద్ధిపై మీడియా ఆత్మీయ సమావేశంలో వివరించిన ఎమ్మెల్యే



**పలమనేరు జనవరి 15 (పెన్ పవర్)**

ఎన్నికల సమయంలో చెప్పిన పనులన్నింటినీ ఇప్పుడు చేసి చూపిస్తున్నామని పలమనేరు శాసనసభ్యులు అమరనాథరెడ్డి పేర్కొన్నారు. పెద్దపంజాని మండలంలోని తమ స్వగ్రామం కెలవాతిలో మకర సంక్రాంతి సందర్భంగా నియోజకవర్గ మీడియాతో ఆత్మీయ సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా కూటమి ప్రభుత్వం ఏర్పడ్డాక ఈ ఆరు నెలల కాలంలో నియోజకవర్గంలో జరిగిన అభివృద్ధి పై వివరించారు. నియోజకవర్గంలో ఇప్పటిదాకా రూ.13 కోట్ల సిసి రోడ్లు, 10 కోట్లతో లింక్ రోడ్లు, ఈఏపి ద్వారా 132 కోట్లతో 117 పనులు చేపట్టినట్లు తెలిపారు. ఇక రూ. 29.09 కోట్లతో కౌండిన్య పరివాహక ప్రాంతంలో చెక్ డ్యామ్స్,6.92 కోట్లతో ఎస్సీ కమ్యూనిటీ హాల్స్ రూ. 1.90 కోట్లతో జగజ్జీవన్ రామ్ భవనం,గంగన్న శిరస్సు స్టేజ్ -1 క్లియరేన్స్ కొరకు రూ. 9.32 కోట్లు,గంగన్న శిరస్సు స్టేజ్ -2 క్లియరేన్స్ కోసం 27 కోట్లు,లోవొల్టేజ్ సమస్య పరిష్కారం కొరకు 45 కోట్లతో సబ్ స్టేషన్ల ఏర్పాటు, పాలి టెక్నిక్ కాలేజ్ బిల్డింగ్ కొరకు రూ.11 కోట్లు, 33 ఎకరాల్లో మోడల్ అగ్రికల్చర్ మార్కెట్ ఏర్పాటు,కుంకీ ఏనుగుల ప్రాజెక్ట్,రూ. 5.80 కోట్లతో టౌన్ హాల్ ఏర్పాటు,22 కోట్లతో ఎస్టీపి ప్లాంట్ ఏర్పాటు,బీసీ బాలికల రెసిడెన్సీయల్ రూ.17 కోట్లు, మైనారిటీ బాలికల రెసిడెన్సీయల్ కాలేజ్ రూ15 కోట్లు,వి. కోటలో డిగ్రీ కాలేజీ ఏర్పాటు,రూ.22.65 కోట్లతో కైగల్ ప్రాజెక్ట్, రూ 9 కోట్లతో కోల్డ్ స్టోరేజి మరియు సిప్ (క్రిటికల్ ఇన్ఫ్రాస్ట్రక్చర్ ప్రోగ్రామ్) ద్వారా 110 కోట్లతో పట్టణంలో పూర్తి స్థాయిలో రోడ్ల ఏర్పాటుకు ప్రభుత్వానికి ప్రతిపాదనలు తిరిగి పంపడం జరిగిందని వివరించారు. అంచలంచెలుగా పలమనేరు నియోజకవర్గ అభివృద్ధిని చేపట్టి గతంలో ఇచ్చిన ప్రతి హామిని నెరవేరుస్తామని ఆయన ఈ సందర్భంగా పేర్కొన్నారు. ఈ మీడియా సమావేశంలో పలమనేరు నియోజకవర్గ పాత్రికేయ సోదరులతో పాటు స్థానిక నేతలు ఉన్నారు.

## పలమనేరు వైసీపీకి పెద్దిరెడ్డి అనుచరుడు ఆకుల గజేంద్రప్రసాద్ బిగ్ షాక్

### రాష్ట్ర సంయుక్త కార్యదర్శి పదవికి రాజీనామా

### త్వరలో జనసేన పార్టీలోకి!




**పలమనేరు జనవరి 15,(పెన్ పవర్)**

ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో జరిగిన సార్వత్రిక ఎన్నికల ఫలితాల్లో వైసీపీ ఘోరంగా ఓటమి పాలైన సంగతి తెలిసిందే. ఈనేపథ్యంలో ఆపార్టీకి కొంతమంది సీనియర్ నేతలు రాజీనామా చేసి ఇతర పార్టీల్లోకి చేరిపోగా,మరి కొంతమంది నేతలు స్తబ్దుగా ఉండిపోయారు. తాజాగా బుధవారం పలమనేరు నియోజకవర్గ నేత,రాష్ట్ర వైసీపీ సంయుక్త కార్యదర్శి ఆకుల గజేంద్ర ప్రసాద్ ఆపార్టీ ప్రాథమిక సభ్యత్వానికి మరియు పదవికి రాజీనామా చేసి బిగ్ షాక్ ఇచ్చారు. నియోజకవర్గ పరిధిలోని గంగవరం నందున్న ఆయన కార్యాలయంలో విలేకరుల సమావేశం ఏర్పాటు చేసి ఈప్రకటన చేశారు. ఆయన మాజీ మంత్రి పెద్దిరెడ్డి రామచంద్రారెడ్డి ప్రధాన అనుచరులుగా అప్పట్లో రాష్ట్ర స్థాయిలో బాగా గుర్తింపు పొందారు. రాజీనామా చేసిన ఆయన మాట్లాడుతూ.. త్వరలో జనసేన పార్టీలోకి వెళుతున్నట్లు స్పష్టం చేశారు.వైసీపీ నందు సంవత్సరాల తరబడి సేవచేసినా పార్టీ ఎటువంటి గుర్తింపు ఇవ్వలేదని ఆవేదన చెందారు. పార్టీలోకి ఎంత నిజాయితీగా వచ్చానో అంతే నిజాయితీగా బయటకు వచ్చానని,ఎటువంటి అక్రమాలకు పాల్పడలేదని అన్నారు.జనసేన అధినేత,రాష్ట్ర ఉపముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ ఆలోచనలకు తన ఆలోచనలకు దగ్గరగా ఉందని అందుకే జనసేన లోకి వెళ్లేందుకు నిర్ణయం తీసుకున్నానని,అన్నీ అనుకూలిస్తే ఈనెల చివర్లో పవన్ కళ్యాణ్ సమక్షంలో జనసేన పార్టీలోకి చేరుతున్నట్లు ఆయన తెలిపారు.

# నేత్రపర్వంగా ఆదిదంపతుల కైలాసగిరి ప్రదక్షిణ

### స్వామి, అమ్మవార్ల వెంట వేలాదిగా తరలిన భక్తజనం

### కైలాసగిరి ప్రదక్షిణలో పాల్గొన్న బొజ్జల సుధీర్ రెడ్డి దంపతులు











**శ్రీ కాళహస్తి - పెన్ పవర్,జనవరి 15**

సంక్రాంతి సంబరాల్లో కనుమరోజైన బుధవారం ఆదిదంపతుల కైలాసగిరి ప్రదక్షిణ నేత్రపర్వంగా జరిగింది. ఆలయంలోని అలంకార మండపంలో స్వర్ణాభరణాలు అలంకరించుకుని ప్రత్యేక పూజల అనంతరం పురవీధుల్లోకి స్వామి,అమ్మవార్లు చప్పరాలపై అధిరోహించి వచ్చారు. తిరుమాఢవీధుల్లో భక్తులకు దర్శనభాగ్యం కల్పించి కైలాసగిరుల మీదుగా గిరిప్రదక్షిణకు బయలుదేరారు. స్వామి,అమ్మవార్లతో పాటు స్థానిక ఎమ్మెల్యే బొజ్జల సుధీర్ రెడ్డి దంపతులు, వేలాది మంది భక్తులు కొండచుట్టు(గిరిప్రదక్షిణ) ఉత్సవానికి బయలుదేరారు. రామచంద్రాపురం గ్రామానికి ముందుండే నాలుగుకాళ్ల మండపం వద్ద స్వామి, అమ్మవార్లను కొలువుదీర్చారు. ఇక్కడ ప్రత్యేక పూజలు నిర్వహించి కర్పూర హారతులు సమర్పించారు. అనంతరం ఇక్కడి నుంచి కొత్తకండ్రిగ, శివనాథపురం, లక్ష్మీపురం గ్రామాల మీదుగా అంజూరు(16 కాళ్ళ) మండపానికి చేరుకున్నారు. ఇక్కడ కొంతసేపు స్వామి, అమ్మవార్లు విడిది చేశారు.భక్తులకు దేవస్థానం తరపున అన్నదానం నిర్వహించారు.అనంతరం రామాపురం మీదుగా వేయిలింగాల కోనకు వచ్చారు. ప్రతి గ్రామంలోనూ ప్రజలు స్వామి, అమ్మవార్లకు పూజలు చేసి కర్పూర నీరాజనాలు అర్పించారు. వేయిలింగాల కోనలో అప్పటికే కొండచుట్టుకు ముందుగా వచ్చిన భక్తజనం స్వామి, అమ్మవార్లను దర్శించుకున్నారు. అక్కడి నుంచి సాయంత్రానికి వేడాం గ్రామం మీదుగా శుకబ్రహ్మాశ్రమం సమీపంలోని ఎదురుసేవా మండపానికి ఉమామహేశ్వరులు చేరుకున్నారు. ఇక్కడ ప్రత్యేక పూజలు నిర్వహించి స్వామి, అమ్మవార్లకు ధూపదీప నైవేధ్యాలను సమర్పించారు. అప్పటికే పట్టణ వాసులంతా ఎదురుసేవా మండపం వద్ద ఎదురుచూస్తూ స్వామి, అమ్మవార్లకు స్వాగతం పలికి దర్శించుకుని పులకించిపోయారు. ఫిబ్రవరి నెలలో జరిగే మహాశివరాత్రి బ్రహ్మోత్సవాలను పురస్కరించుకుని కైలాసగిరి పర్వత పంక్తుల్లో కొలువైన రుషులు, మహారుషులు, సప్త రుషులు, సకల దేవతలకు ఆహ్వానం పలకడానికి కనుమ రోజున జ్ఞానప్రసూనాంబ సమేత శ్రీకాళహస్తీశ్వరుడు కొట్టు చుట్టు ఉత్సడానికి బయలుదేరుతారు. ఈ ఉత్సవంలో భాగంగా కైలాసగిరుల్లోని మునులందరిని పెళ్లికి రమ్మని పిలుస్తారు. అదే ఈ కనుమ రోజున జరిగే కైలాసగిరి ప్రదక్షిణ అంతరార్థం. తర్వాత మహాశివరాత్రి బ్రహ్మోత్సవాల్లో స్వామి, అమ్మవార్ల కళ్యాణోత్సవం అనంతరం మరోసటి రోజున తిరిగి కొండచుట్టు ఉత్సవానికి వెళ్లి తమ పెళ్లికి వచ్చిన మునులు, సకలదేవతలకు వీడ్కోలు పలుకుతారు. ఇదే ఈ కైలాసగిరి ప్రదక్షిణ ప్రశస్త్యం. స్వామి, అమ్మవార్ల వెంట కొండచుట్టు ఉత్సవానికి వెళ్లి స్వామి, అమ్మవార్లతో పాటు కైలాసగిరుల్లో కొలువైన దేవగణాల ఆశీస్సులు అందుకోవడం ద్వారా సకల శుభాలు కలుగుతాయనే నమ్మకంతో భక్తజనులు వేలాదిగా గిరి ప్రదక్షిణకు వీచ్చేస్తారు. పూర్వం నుంచి ఈ సంస్కృతి కొనసాగుతోంది. ఈ కార్యక్రమంలో ఎమ్మెల్యే బొజ్జల సుధీర్ రెడ్డి దంపతులు, ఆలయ కార్యనిర్వహణాధికారి బాపిరెడ్డి,ఇతర ఆలయ అధికారులు పాల్గొన్నారు.

## జనసేన పార్టీ ఆధ్వర్యంలో ఘనంగా 2000 మందికి అన్నదానం పంపిణీ





శ్రీ కాళహస్తి – పెన్ పవర్, జనవరి 15

కనుమ పండుగ పర్వదినాన శ్రీకాళహస్తీశ్వర స్వామి గిరి ప్రదక్షిణ సందర్భంగా శ్రీకాళహస్తి నియోజకవర్గం జనసేన పార్టీ ఇంచార్జి వినుత. కోటా ఆదేశాలు మేరకు వెయ్యి లింగాల కోన మార్గంలో 2000 మంది భక్తులకి అన్నదానం చేయడం జరిగినది. ఈ కార్యక్రమంలో నియోజకవర్గం ఐటీ కోఆర్డినేటర్ కావలి. శివకుమార్, పట్టణ అధ్యక్షులు తోట. గణేష్, తోట్ట బెడు మండల అధ్యక్షులు పేట చంద్ర శేఖర్, పట్టణ ఉపాధ్యక్షులు రవి కుమార్ రెడ్డి, పట్టణ ప్రధాన కార్యదర్శి పేట. చిరంజీవి, గరిక. సురేష్, దుమ్ము రాయల్, దినేష్, లక్ష్మణ్,మహేష్, దినేష్, దివాకర్, రాజా, వీర మహిళలు మరియు జనసైనికులు పాల్గొన్నారు.

## నారా లోకేష్‌కు ముక్కంటి ప్రసాదాలు అందించిన ఎమ్మెల్యే బొజ్జల సుధీర్ రెడ్డి.

శ్రీ కాళహస్తి – పెన్ పవర్, జనవరి 15

సంక్రాంతి పండుగ సందర్భంగా స్వంత ఊరు నారావారి పల్లె కు విచ్చేసిన విద్యశాఖ మంత్రి నారా లోకేష్‌ను బుధవారం నాడు శ్రీ కాళహస్తి ఎమ్మెల్యే బొజ్జల సుధీర్ రెడ్డి మర్యాద పూర్వకంగా కలిసి శ్రీ కాళహస్తి స్వామివారి తీర్థ ప్రసాదాలు అందించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ నియోజకవర్గంలోని గురుకుల పాఠశాలలు, హాస్టల్స్ ను అభివృద్ధి చెయ్యాలని కోరారు. అలాగే నియోజకవర్గ అభివృద్ధికి సహకారం అందిచాలని,త్వరలో జరిగే శ్రీ కాళహస్తీశ్వర స్వామి వారి మహాశివరాత్రి ఉత్సవాలకు విచ్చేయాలని కోరారు.





# కాపు - బలిజ సోదరులకు వెన్నంటి ఉంటా...

### లింగ సముద్రం అభివృద్ధికి కృషి చేస్తామన్న ఇంటూరి నాగేశ్వర రావు

### లింగసముద్రంలో అన్యాక్రాంతమైన ప్రభుత్వ స్థలాల పరిరక్షణకు చర్యలు చేపడతామని హామీ





లింగసముద్రం పెన్ పవర్, జనవరి 15:

కాపు,బలిజ సోదరులకు అన్ని విధాలా సహాయ సహకారాలు అందిస్తామని, అదేవిధంగా ఆ వర్గీయులకు ఒక కుటుంబ సభ్యునిగా వారి సమస్యలను పరిష్కరిస్తూ అభివృద్ధికి కృషి చేయడం జరుగుతుందని కందుకూరు ఎమ్మెల్యే ఇంటూరి నాగేశ్వర రావు అన్నారు. సంక్రాంతి సంబరాలను పురస్కరించుకొని మండల కేంద్రం అయిన లింగసముద్రం గ్రామంలోని బలిజపాలెం నందు కీర్తిశేషులు అడపా. వెంకయ్య – పుల్లమ్మల జ్ఞాపకార్థం వారి కుటుంబ సభ్యులు నిర్వహించిన ముగ్గుల పోటీలలో విజేతలకు బహుమతుల ప్రధానోత్సవం కార్యక్రమాన్ని బలిజపాలెం గ్రామం లోని శ్రీ కోదండ రామస్వామి దేవస్థానం వద్ద మంగళవారం రాత్రి ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా జరిగే కార్యక్రమాలకు ముఖ్య అతిథిగా హాజరయ్యేందుకు బలిజపాలెం గ్రామానికి విచ్చేసిన ఎమ్మెల్యే నాగేశ్వర రావుకు గ్రామంలోని శ్రీ ప్రసన్న ఆంజనేయ స్వామి దేవాలయం వద్ద బలిజపాలెం గ్రామస్తులు, స్థానిక టిడిపి నేతలు ఘన స్వాగతం పలికారు. అనంతరం ప్రత్యేకంగా ఏర్పాటు చేసిన ఎడ్లబండిపై ఎమ్మెల్యే నాగేశ్వర రావును ఊరేగిస్తూ,హరిదాసు కీర్తనలు మధ్య, గ్రామస్తుల హర్షధ్వానాల మధ్య ఆయనను శ్రీ కోదండ రామస్వామి దేవస్థానం వద్దకు ఊరేగింపుగా తీసుకొని వెళ్లారు. అనంతరం జరిగిన బహుమతుల ప్రధానోత్సవం కార్యక్రమానికి శ్రీ కోదండ రామస్వామి దేవస్థానం అభివృద్ధి కమిటీ చైర్మన్ మాటూరి. శ్రీనివాసులు అధ్యక్షత వహించారు. లింగ సముద్రం గ్రామ పంచాయితీ పరిధిలో ఉన్న సమస్యల పరిష్కారం కోసం ప్రత్యేకంగా చొరవ చూపాలని,బలిజపాలెం గ్రామంలో గతంలో మూత బడిన ప్రభుత్వ పాఠశాలను తిరిగి ప్రారంభించేందుకు వీలుగా తగిన చర్యలు తీసుకోవాలని ఆయన ఎమ్మెల్యే నాగేశ్వరరావుకు విజ్ఞప్తిచేశారు. ఈ కార్యక్రమం లో ముఖ్య అతిథిగా పాల్గొన్న ఎమ్మెల్యే నాగేశ్వర రావు మాట్లాడుతూ గత ఎన్నికల సమయంలో కాపు బలిజ సామాజిక వర్గానికి చెందిన సోదరుల సహకారం మరువ లేనిదని అన్నారు. తెలుగు దేశం, జన సేన, బీజేపీ పార్టీలు ఉమ్మడి కూటమిగా ఏర్పడి ఎన్నికలకు వెళ్లడంతో గత ఐదేళ్ల పాలనలో అక్రమాలకు పాల్పడిన వైకాపా ప్రభుత్వానికి రాష్ట్ర ప్రజలు బుద్ధి చెప్పి ఉమ్మడి కూటమి ప్రభుత్వానికి ఏకంగా 164 సీట్లను అందించారని అన్నారు. గత ప్రభుత్వ హయాంలో వైకాపా నాయకులు అక్రమంగా ప్రభుత్వ ఆస్తులను ఆక్రమించుకొని ఏ విధంగా అన్యాక్రాంతానికి పాల్పడ్డారో లింగసముద్రం ప్రభుత్వ లైబ్రరీ భవనం ఉదంతాన్ని పరిశీలించి నట్లయితే అందరికీ అర్థమవుతుందని ఆయన పేర్కొన్నారు. లింగసముద్రం గ్రామంలో ప్రభుత్వ ఆస్తులు అన్యాక్రాంతం కాకుండా చర్యలు తీసుకోవడం జరుగుతుందని, అదే సమయంలో వైకాపా హయాంలో అక్రమంగా ప్రభుత్వ ఆస్తులను ఆక్రమించుకొని దర్జాగా ఉన్న నేతలను ఉపేక్షించేది లేదని, ఈ విషయంలో ప్రభుత్వం, చట్టం తన పని తాను చేసుకుంటూ పోతుందని ఎమ్మెల్యే నాగేశ్వర రావు అన్నారు. అనంతరం ఎమ్మెల్యే నాగేశ్వర రావు ముగ్గుల పోటీలలో ప్రథమ బహుమతి సాధించిన వేముల పార్వతి కి రూ. 10,116 లు, ద్వితీయ బహుమతి పొందిన మైల రమా దేవికి రూ.. 7,116లు, తృతీయ బహుమతి పొందిన మాటూరి రజితకు రూ. 5,116 అంద జేశారు. ఈ పోటీలలో విజేతలకు బహుమతులను శ్రీమతి అండ్ శ్రీ అడపా పుల్లమ్మ – వెంకయ్యల కుమారుడు,మొగిలిచర్ల సొసైటి మాజీ చైర్మన్ అడపా వెంకట్రావు బహుకరించారు. కన్సోలేషన్ బహుమతి పొందిన వెన్నపూస. లక్ష్మీ రేఖకు మహేంద్ర ట్రాక్టర్స్, ఒంగోలు నిర్వాహకులు తోట లక్ష్మీ నారాయణ అంద జేశారు. అనంతరం ఎమ్మెల్యే నాగేశ్వర రావును బలిజపాలెం గ్రామస్తులు, యువకులు ఘనంగా సన్మానించారు. ఎమ్మెల్యే నాగేశ్వర రావుకు గ్రామస్తుల సన్మానం చేసిన అనంతరం గతంలో ప్రభుత్వ శాఖల్లో వివిధ హోదాలలో పని చేసి పదవీ విరమణ చేసిన విశ్రాంత ఉద్యోగులకు, గత కొంత కాలం నుంచి బలిజ పాలెం గ్రామానికి వివిధ రకాలుగా భూరి విరాళాలు అందజేసిన ఆయా కుటుంబ సభ్యులను ఎమ్మెల్యే నాగేశ్వర రావు ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో లింగ సముద్రం మండల పరిషత్ మాజీ వైస్ ఎం.పి.పి వంకాయలపాటి. మాల్యాద్రి, మొగిలిచర్ల సింగిల్ విండో మాజీ చైర్మన్ అడపా వెంకట్రావు, లింగసముద్రం మాజీ సర్పంచ్ ఉమ్మడిశెట్టి నాగేశ్వరరావు, లింగసముద్రం మాజీ ఎం.పి.టి.సి బింకం. శేషయ్య, జనసేన పార్టీ కందుకూరు నియోజకవర్గ ఐటి విభాగం కో ఆర్డినేటర్ బింకం నరేంద్ర, లింగ సముద్రం మండల తెలుగు యువత అధ్యక్షుడు అడపా రంగయ్య, లింగసముద్రం మండల టిడిపి మాజీ ఉపాధ్యక్షుడు అడపా నరసయ్య నాయుడు, లింగసముద్రం గ్రామ పంచాయతీ 9వ వార్డు సభ్యులు నాయుడు వెంకట రత్తయ్య, లింగసముద్రం గ్రామ పంచాయతీ మాజీ సభ్యులు ఉమ్మడి శెట్టి. రాధాకృష్ణ, ముత్తుం గిరి బాలాజీ, మామిడేల లక్ష్మీ దేవి లతో పాటు వందలాది మంది గ్రామస్తులు,యువకులు పాల్గొన్నారు. సంక్రాంతి సంబరాలలో భాగంగా బలిజపాలెం గ్రామంలో మూడు రోజుల పాటు డ్యాన్స్ బేబీ డ్యాన్స్, పాట కచ్చేరి, ఇతర సాంస్కృతిక కార్యక్రమాలను ఏర్పాటు చేశారు.

# స్ఫూర్తి, ప్రేరణ కోసం మహనీయుల విగ్రహాలు



స్టాఫ్ రిపోర్టర్ ఒంగోలు, పెన్ పవర్ జనవరి 15

ఒంగోలు మండలంలోని ఉలిచి గ్రామం బాబు జగ్జీవన్ నగర్ తుఫాన్ షెల్టర్ వద్ద డాక్టర్ బి.ఆర్.అంబేద్కర్, బాబూ జగ్జీవన్ రామ్ విగ్రహాల నిర్మాణాలకు భూమి పూజ శంకుస్థాపన కార్యక్రమం మంగళవారం ఘనంగా నిర్వహించారు. రాజకీయాలకు అతీతంగా, సామాజిక సమానత్వం, న్యాయం పట్ల ప్రజలలో చైతన్యం పెంపొందించడమే ప్రధాన లక్ష్యంగా జరిగినది. కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా ఒంగోలు తెలుగుదేశం పార్టీ మండల నాయకులు ఎర్రంనేని నరసింహారావు, రాష్ట్ర పొగాకు బోర్డు మాజీ ఛైర్మన్ చుంచు శేషయ్య, ఉలిచి టొబాకో బోర్డు ఫెడరేషన్ అధ్యక్షులు యర్ర అంజయ్య, గ్రామ రైతులు చుంచు సింగయ్య, ఎర్రంనేని వెంకట శేషయ్య, చుంచు శేషగిరి, టీచర్ చుంచు అంజనేయులు, ఉలిచి అభ్యుదయ సేవా మండలి ప్రతినిధి చప్పిడి రవీంద్ర, వైసీపీ నాయకులు చుంచు రామకృష్ణ, పారిశ్రామికవేత్తలు బోయిడి నాగరాజు, బోయిడి బాలకృష్ణ, గల్లా గాంధీ, కాటి అంజయ్య పాల్గొన్నారు. మహనీయుల ఆశయాలను గుర్తుచేస్తూ, సమాజం అభివృద్ధి కోసం ప్రతి ఒక్కరూ కృషి చేయాల్సిన అవసరాన్ని ప్రత్యేకంగా ప్రస్తావించారు. ఈ కార్యక్రమంలో గ్రామ పెద్దలు, వివిధ సంఘాల ప్రతినిధులు, గ్రామ ప్రజలు పెద్ద ఎత్తున హాజరై, మహనీయుల సేవలను స్మరించుకున్నారు. ఈ కార్యక్రమంలో గ్రామ మహిళలు పెద్ద సంఖ్యలో పాల్గొని, కార్యక్రమాన్ని విజయవంతం చేశారు. శంకుస్థాపన కార్యక్రమాన్ని సమర్థంగా సమన్వయపరిచిన కావూరి సుధాకర్ కృషిని వక్తలు ప్రత్యేకంగా ప్రశంసించారు. ఈ కార్యక్రమానికి డా. విజయ చంద్ర వ్యాఖ్యతగా వ్యవహరించడం ఆకర్షణగా నిలిచినది. బాబు జగ్జీవన్ రామ్ సంక్షేమ సంఘం ఆధ్వర్యంలో జరిగిన ఈ కార్యక్రమం, సమాజంలో సమానత్వం, సామాజిక న్యాయం, సంక్షేమం పట్ల ప్రజల్లో మార్గదర్శకత కల్పించాలనే ప్రధాన అవగాహనను చేయగలిగింది. నిర్వాహకులు మాట్లాడుతూ, ఈ విగ్రహాల ప్రతిష్టతో సమాజంలో మార్పు, స్ఫూర్తి, నైతిక విలువలు పెరుగుతాయని ఆశాభావం వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమం విజయవంతంగా పూర్తవడంలో గ్రామ ప్రజల సహకారం, ఉత్సాహం అసాధారణంగా కనిపించింది. కార్యక్రమం ముగింపు సందర్భంగా, నిర్వాహకులు కొమ్ము సుబ్బా రావు (విగ్రహ కమిటీ అధ్యక్షులు), సిబిఐటీ ఇంజనీరింగ్ కళాశాల ప్రొఫెసర్ గంగాధర రావు, కోడూరి ఎలీషా, కావూరి కొండయ్య, కొమ్ము కృష్ణ, కొమ్ము డేవిడ్, గుడవల్లి సురేశ్, కొమ్ము శేషగిరి, కోడూరి బాబు, కొమ్ము అంజయ్య, కొమ్ము సుబ్బారావు, కొమ్ము అంజయ్య (ఎల్ఐసి ఏజెంట్), గరికిపూడి కోటేశ్వరరావు, పసుమర్తి ఆనందరావు, కొమ్ము రమేష్, గూడవల్లి నాగేశ్వరరావు, కొండమీది రమేష్ (ఎలక్ట్రిషియన్) తదితరులు పాల్గొన్నారు.



## సంక్రాంతి పోటీలో గెలుపొందిన వారికి బహుమతులు

### పీయల్ యన్ సీ ఫౌండేషన్.



**పుల్లల చెరువు పెన్ పవర్ జనవరి 15**

పుల్లల చెరువు మండల కేంద్రములో మూడు రోజుల పాటు నిర్వహించిన సంక్రాంతి సంబురాలకు సహకరించిన గ్రామ ప్రజలకు దన్యవాదాలు తెలిపిన పీయల్ యన్ సీ ఫౌండర్ చైర్మన్ పోట్ల పల్లి బాలకృష్ణ.సంక్రాంతి సంబరాలతో పాటు మండల స్థాయి క్రీడా పోటీలలో పాల్గొని విజేతలకు గోమాత అందాల పోటీలో మొదటి బహుమతి 5116 రుపాయాలు లక్ష్మీ నరసింహ నాయక్,రెండవ బహుమతి 2116 రూపాయలు చిన్ని నాయక్, ముగ్గులు పోటీలో మొదటి బహుమతి వెండి గిన్నె దామసాని కావ్య,రెండవ బహుమతి టేబుల్ ఫ్యాన్ చూడా మణి, మూడో బహుమతి కుక్కర్ ముద్దా హర్షిని,రెండో రోజు ట్రాక్టర్ ట్రక్ రివర్స్ పోటీలో మొదటి బహుమతి 5116 రూపాయలు కాసా పెద్ద బ్రహ్మయ్య పుల్లల చెరువు,రెండవ బహుమతి 3116 రూపాయలు సుద్ధపల్లి అంజి బీర్నేనీపల్లి,సాయత్రం స్లోబైక్ రేసింగ్ పోటీలో మొదటి బహుమతి 3,116 వంకర బోయిన రాముడు పుల్లలచెరువు,రెండవ బహుమతి 2,116 రూపాయలు పిట్ట నాగరాజు గారపెంట, పోటీలలో గెలుపొందిన విజేతలకు పోట్ల పల్లి బాలకృష్ణ,యర్రగొండపాలెం సీ ఐ ప్రభాకర్,పుల్లల చెరువు ఎస్సై సంపత్ కుమార్ అందజేశారు. అనతరం గ్రామ ప్రజలు సంక్రాంతి ఉత్సవాలు నిర్వహించిన పోట్ల పల్లి బాలకృష్ణ ను శాలువాలతో సత్కరించారు.

## ముగిసిన శ్రీగిరి ధనుర్మాస విశేష ఉత్సవాలు

- భక్తులను ఆకట్టుకున్న భక్తి సంగీత విభావరి..

కోలాట ప్రదర్శన

- వేడుకగా శ్రీవారి తిరు వీధి ఉత్సవం







**స్టాఫ్ రిపోర్టర్ ఒంగోలు, పెన్ పవర్ జనవరి 15**

ఒంగోలులోని కుర్తాళం శ్రీ సిద్ధేశ్వరీ పీఠ పాలిత శ్రీగిరి శ్రీ వేంకటేశ్వర స్వామి వారి ఆలయంలో మూడు రోజుల పాటు నిర్వహించిన ధనుర్మాస విశేష ఉత్సవాలు బుధవారం రాత్రితో ఘనంగా ముగిసాయి. శ్రీవారి ధనుర్మాస ఉత్సవా లలో భాగంగా శ్రీవారికి ఊంజల సేవను ఆలయ ఆలయ అర్చకులు వేద పండితులు శోభాయమానంగా నిర్వహించారు. శ్రీగిరి ఆస్థాన సంగీత విద్వాంసులు వీ వీ ఎస్ వినోద్ కుమార్ ఆలపించిన అన్నమాచార్య భక్తి సంకీర్తనలు భక్తులకు ఆధ్యాత్మిక రసానందాన్ని పంచిపెట్టాయి. పరమ పురుషుడు గోపాల బాలుడైనాడు.. చాలదా హరినామ పంచామృతము తమకు ..దేవ దుందుభుల తోడ వెంకటేశు డైనాడు.. కలియుగ మెటులైన వంటి అన్నమాచార్య సంకీర్తనలను భక్తుల కోరికపై వినోద్ కుమార్ చక్కగా గానం చేశారు. బుధవారం సాయంత్రం శ్రీగిరి శ్రీ వెంకటేశ్వర స్వామి వారికి తిరు వీధి ఉత్సవాన్ని ఘనంగా నిర్వహించారు. ఉభయ దేవేరులతో కూడి శ్రీవారు తిరు వీధులలో విహరించారు. స్వర్ణ సుబ్బారావు బృందం కోలాట ప్రదర్శన భక్తులను ఆకట్టుకుంది. శ్రీగిరి దేవస్థానం ధర్మకర్తల మండలి చైర్ పర్సన్ ఆలూరు ఝాన్సీ రాణి .. కార్య నిర్వహణ ధర్మకర్త సి వి రామకృష్ణారావు.. ధర్మకర్తలు ఆలూరు వెంకటేశ్వరరావు.. ఆలూరు లక్ష్మీ కుమారి తదితరులతో పాటు ఆలూరు జై శంకర్ పర్యవేక్షించారు. ఆలయ నిర్వాహకులు భక్తులకు శ్రీవారి తీర్థ ప్రసాదాలను అందజేశారు.

## అల్లినగరం మునగనూరి లోక రక్ష గుప్తా ఆధ్వర్యంలో

# ఘనంగా గోదా రంగనాథ స్వామి కళ్యాణ మహోత్సవం

గోదాదేవి రంగనాథ స్వామి కళ్యాణ మహోత్సవ వేడుకలకు హాజరైన భక్తజన సందోహం

కన్నుల పండుగగా సాగిన కళ్యాణ మహోత్సవ వేడుకలు.

ప్రజలందరూ ఆయురారోగ్యాలు సుఖసంతోషాలతో నిండు నూరేళ్లు జీవించాలని లోక రక్ష గుప్త ఆకాంక్ష.









**కొమరోలు పెన్ పవర్ జనవరి 14**

గుర్రం గూడా ఆదిత్య నగర్ శివాలయంలో సంక్రాంతి పర్వదినాన్ని పురస్కరించుకొని గోదాదేవి గోదా రంగనాథ స్వాముల కళ్యాణ మహోత్సవ వేడుకలు అత్యంత వైభవంగా ఘనంగా నిర్వహించామని కొమరోలు మండలం అల్లినగరం గ్రామ వాస్తవ్యులు, పుష్పగిరి మహాసంస్థాన దేవాలయాల ధర్మాధికారి మునగనూరి లోక రక్షగుప్త (ఎంఎల్ఆర్ గుప్తా) తెలిపారు.హైదరాబాదులోని గుర్రం గూడా శివాలయంలో లోక రక్ష గుప్తా ఆధ్వర్యంలో శ్రీ శ్రీ జగద్గురు పుష్పగిరి శంకరాచార్య మహా సంస్థాన పీఠాధిపతులు అవనవద్దండ విద్యా శంకర భారతి మహాస్వామి మంగళ శాసనములు పరిపూర్ణ ఆశీస్సులతో, కిషోర్ కుమార్ గణేష్ శర్మ అర్చక స్వాముల సహకారంతో గోదాదేవి, గోదా రంగనాథ స్వామి కళ్యాణ మహోత్సవ వేడుకలను రంగ రంగ వైభవంగా, కన్నుల పండుగగా, అత్యంత భక్తిశ్రద్ధలు, ఆనందోత్సవాలతో నిర్వహించామని ఆయన తెలిపారు .ఆ సందర్భంగా ఆలయంలో నిర్వహించిన పూజా కార్యక్రమాలకు వివిధ వర్గాలకు చెందిన భక్తులు హాజరు కావడంతో ఆలయం భక్తజన సందోహంతో నిండి కలకలలాడింది.ఆ సందర్భంగా భక్త దంపతులు పూల బంతులతో బంతి ఆటలు ఆడి భక్తులకు కనువిందు చేశారు. అలాగే పూల హారాలతో కొబ్బరికాయలతో నిర్వహించిన వివిధ రకాల ప్రదర్శనలు భక్తులను ఆకట్టుకున్నాయి. ఆలయంలో పలు రకాల పూజలు ,అభిషేకాలు నిర్వహించారు. కార్యక్రమాలను నిర్వహించేందుకు ఆలయ అర్చక స్వాములు, కమిటీ సభ్యులు అందించిన సహకారం మరువలేనిదని ఎం.ఎల్.ఆర్ గుప్తా తెలుపుతూ, వారికి ధన్యవాదాలు తెలిపారు. కాశీ విశ్వనాథ స్వామి ఆశీస్సులు అందరిపై ఉండాలని, ఆయన ఆకాంక్షించారు .అలాగే సంక్రాంతి పర్వదిన సందర్భంగా ప్రజలకు ఆయన శుభాకాంక్షలు తెలియజేస్తూ, ప్రజలందరూ ఆయురారోగ్యాలు, సుఖ సంతోషాలతో, అష్ట ఐశ్వర్యాలతో నిండు నూరేళ్లు జీవించాలని భగవంతుని ప్రార్థించినట్లుగా ఎమ్మెల్యే గుప్తా తెలిపారు. గోదాదేవి రంగనాథ స్వాముల వారి కళ్యాణ మహోత్సవ వేడుకలలో పలువురు ఆధ్యాత్మికవేత్తలు, ఉన్నతాధికారులు ,వివిధ వర్గాల భక్తులు పాల్గొన్నారు. కొమరోలు మండలం అల్లినగరం గ్రామానికి చెందిన స్వర్గీయ మునగనూరి వెంకటసుబ్బయ్య తనయుడు లోకరక్ష గుప్తా ఎంఎల్ఆర్ గుప్తా ఆధ్వర్యంలో హైదరాబాదులోని గుర్రం గూడా ఆదిత్య నగర్ శివాలయంలో గోదాదేవి, గోదా రంగనాథ స్వాముల వారి కళ్యాణ మహోత్సవ వేడుకలు ఘనంగా జరగడం పట్ల అల్లినగరం గ్రామానికి చెందిన పలువురు హర్షం వ్యక్తం చేస్తూ, లోకరక్ష గుప్తా ను అభినంది స్తూ అల్లినగరం గ్రామానికి మంచి గుర్తింపు ,పేరు ప్రత్యర్థులు వచ్చే విధంగా ఆధ్యాత్మిక కార్యక్రమాలు నిర్వహిస్తున్నారని పేర్కొన్నారు.

## అల్లినగరంలో హైకోర్టు ఉత్తర్వులు, పోలీసు బందోబస్తు మధ్య

# సజావుగా సాగిన పారువేట కార్యక్రమాలు

నాలుగు సంవత్సరాల తరువాత నిర్వహించిన పారువేట కార్యక్రమాలు.

హర్షం వ్యక్తం చేస్తున్న అల్లినగరం గ్రామస్తులు.

పారువేట కార్యక్రమాలకు అడ్డుపడుతున్నారంటూ హైకోర్టును ఆశ్రయించిన అల్లినగరం సర్పంచ్ బంగారు రత్నాలు.

సర్పంచ్ కు అనుకూలంగా ఉత్తర్వులు జారీ చేసిన హైకోర్టు.

మేళ తాళాలతో ఊరేగింపుగా రాముల వారి ఆలయానికి వెళ్లి పూజలు చేసి కొబ్బరికాయ కొట్టిన సర్పంచ్ బంగారు రత్నాలు.

అనంతరం ఆనందోత్సవాలతో పోలీసుల పహారాతో సాగిన పారువేట.





**కొమరోలు పెన్ పవర్ జనవరి 15**

సంక్రాంతి పర్వదిన సందర్భంగా అల్లినగరం గ్రామంలో నాలుగు సంవత్సరాల తరువాత పారువేట కార్యక్రమాలు బుధవారం హైకోర్టు ఉత్తర్వులు పోలీసులు బందోబస్తు మధ్య సాఫీగా సాగింది. 20201 లో జరిగిన గ్రామపంచాయతీ ఎన్నికల సందర్భంగా అల్లినగరం గ్రామం సర్పంచిగా వైసీపీ మద్దతు గా బీసీ కులానికి చెందిన బంగారు రత్నాలు ఎన్నికయ్యారు. అంతకుముందు సర్పంచిగా పనిచేసిన అగ్రవర్ణాలకు చెందిన వారు సంక్రాంతి పండుగ సందర్భంగా కనుమ పండుగ రోజున రాముల వారి ఆలయంలో మొదట పూజలు చేసి కొబ్బరికాయ కొట్టేవారు .సర్పంచ్ అనంతరం ఆలయ ధర్మకర్త ,గ్రామ పెద్దలు, ప్రజలు కొబ్బరికాయలు కొట్టి పూజలు చేసేవారు. అయితే బంగారు రత్నాలు సర్పంచ్ గా ఎన్నికైన తర్వాత గత సాంప్రదాయానికి తిలోదకాలు ఇస్తూ పంచాయతీ ప్రథమ పౌరురాలైన సర్పంచి రాకను అడ్డుకుంటూ ఆ గ్రామంలోని కొందరు అగ్ర కులస్తులు రాజకీయ ప్రత్యర్థులు ఉద్రిక్తత వాతావరణం కల్పించేవారు. దీనితో పోలీసులు కూడా సర్పంచ్ కు నచ్చ చెప్పి గ్రామంలో శాంతిభద్రతల పరిరక్షణకు సహకరించాలని కోరుతూ సర్పంచ్ నుకోరేవారు. గ్రామంలో శాంతి భద్రతలకు విఘాతం కలుగుతుందనే సమాచారంతో పోలీసులు పారువేట కార్యక్రమం జరగకుండా నిలిపి వేసేవారు. దీనితో ప్రజలు తీవ్ర ఆవేదనకు గురి అయ్యేవారు. అయితే ఇటీవల సర్పంచి బంగారు రత్నాలు హైకోర్టును ఆశ్రయించి తమ గ్రామంలో గత దశాబ్దాల కాలంగా ఆనందోత్సవాలతో సాగుతున్న పారువేట జరగకుండా తమ ప్రత్యర్థులు అగ్రకులార వారు తన రాకను లక్ష్యంగా చేసుకొని అడ్డుకుంటున్నారని, దీనితో ప్రజల మనోభావాలు దెబ్బతింటు, ఆనంద ఉత్సవాలకు దూరంగా ఉండవలసవస్తున్నదని ,దీనికి ప్రధానంగా 8 మంది కారణమంటూ వారి పేర్లను వివరిస్తూ తమ గ్రామంలో సాంప్రదాయబద్ధంగా సాగుతున్న సంక్రాంతి పర్వదిన సందర్భంగా జరిగే పారువేటను ఈ ఏడాది జరిగే విధంగా ఉత్తర్వులు ఇవ్వాలని కోరుతూ హైకోర్టును ఆశ్రయించారు. దీనితో హైకోర్టు సర్పంచ్ కు సానుకూలంగా ఉత్తర్వులు ఇస్తూ, అల్లినగరం గ్రామంలో పారువేట కార్యక్రమం సజావుగా జరిగేందుకు గట్టి పోలీసు బందు ఏర్పాటు చేయాలని, శాంతి భద్రతలకు విఘాతం కలిగించే వారిని గుర్తించి వారిపై ముందస్తు చర్యలు తీసుకోవాలని పోలీసు ఉన్నతాధికారులను ఆదేశించింది. దీనితో జిల్లా ఎస్పీ ఏ ఆర్ దామోదర్ ఆదేశాల మేరకు బుధవారం గిద్దలూరు సీఐ రామకోటయ్య ఆధ్వర్యంలో రాచర్ల, మార్కాపురం టౌన్ ఎస్ఐ లు కోటేశ్వరరావు రాజా రామ్మోహన్ రావు, పలువురు ఏఎస్ఐలు దాదాపు 30 మంది కానిస్టేబుళ్లు అల్లినగరం చేరుకొని పారు వేట కార్యక్రమాలను పర్యవేక్షించారు. అందులో భాగంగా గ్రామ సర్పంచ్ బంగారు రత్నాలు మధ్యాహ్నము రెండు గంటల నుంచి మూడు గంటల్లోపు సాంప్రదాయబద్ధంగా మేళతాళాలతో ఆలయానికి చేరుకొని పూజా కార్యక్రమాలు నిర్వహించి కొబ్బరికాయ కొట్టవలసిందిగా తెలియజేశారు. దీనితో సర్పంచ్ బంగారు రత్నాలు, ఆమె భర్త వెంకటేశ్వర్లు ,వైసీపీ నాయకులు బంగారు విశ్వరూపం, తో పాటు పలువురు వైసీపీ నాయకులు కార్యకర్తలు బంగారు రత్నాలు బంధువులు అభిమానులు మేళ తాళాలతో భారీ భారీ ఊరేగింపుగా తమ ఇంటి నుంచి పోలీసు బందోబస్తు మధ్య బయలుదేరి గ్రామ మధ్యలో ఉన్న రాముల వారి ఆలయానికి చేరుకొని పూజా కార్యక్రమాలలో పాల్గొన్నారు. ఆ సందర్భంగా వేద పండితులు పూజా కార్యక్రమాలు నిర్వహించి సర్పంచి బంగారు రత్నాలు ,ఆమె భర్త వెంకటేశ్వర్లు, వైసీపీ నేత విశ్వరూపం తదితరులను ఆశీర్వదించగా బంగారు రత్నాలు పంచాయతీ ప్రథమ పౌరురాలి హోదాలో మొదట కొబ్బరికాయ కొట్టి పారువేట కార్యక్రమాలకు శ్రీకారం చుట్టారు దాదాపు గంట పాటు సాగిన పూజా కార్యక్రమాల అనంతరం తీర్థ ప్రసాదాలు పంపిణీ చేసి సర్పంచ్ బంగారు రత్నాలు ఆమె అనుచరులు ఇంటికి వెళ్లారు. ఆ తరువాత ఆలయ ధర్మకర్త గ్రామ పెద్దలు పూజా కార్యక్రమాలు నిర్వహించి పారువేట కార్యక్రమానికి ఏర్పాటు చేశారు . సీతారాములు లక్ష్మణులు ఆంజనేయ స్వామి తదితర ఉత్సవ విగ్రహాలను అలంకరించిన వాహనం మేళ తాళాలు తప్పెట్ల పోలీసుల బందోబస్తుతో సర్పంచ్ తో పాటు ఆమె అనుచర వర్గం కలిసి రాగా గ్రామ వీధుల మీదుగా సాగి గ్రామం వెలుపలగల పారువేట స్థలానికి చేరుకున్నది. అక్కడ వివిధ రకాల పోటీలు నిర్వహించిన అనంతరం వాహనాన్ని గ్రామానికి చేర్చి వీధులలో ఊరేగింపు నిర్వహించారు. ఆ సందర్భంగా ప్రజలు ఉత్సవ విగ్రహాలకు కాయ కర్పూరం సమర్పించి తమ భక్తిని చాటుకున్నారు. నాలుగు సంవత్సరాల తర్వాత గ్రామంలో పారువేట కార్యక్రమం ఆనందోత్సవాలతో భక్తిశ్రద్ధలతో సాగడం పట్ల సర్పంచ్ బంగారు రత్నాలు, వైసిపి నేతలు కార్యకర్తలు కుల మతాలకు అతీతంగా ఆ గ్రామస్తులు సంతృప్తి హర్షం వ్యక్తం చేశారు .అల్లినగరం గ్రామంలో పారువేట కార్యక్రమం సజావుగా ప్రశాంతంగా ముగియటం పట్ల పోలీసు ఉన్నతాధికారులు కూడా ఊరట చెందారు. గ్రామంలో పారువేట కార్యక్రమం నిర్వహించటం పట్ల గ్రామం కొత్త కళను సంతరించుకోగా గ్రామంలో ఆనంద ఉత్సవాలు వెల్లి విరిసాయి. ప్రజలు సర్పంచ్ బంగారు రత్నాలు వైసిపి నాయకులు విశ్వరూపం తదితరులను అభినందించారు.

## ఆనందోత్సవాలతో ముగిసిన

# సంక్రాంతి సంబరాలు







**కొమరోలు పెన్ పవర్ జనవరి 15**


కొమరోలు మండలంలో సంక్రాం తి సంబరాలు బుధవారంతో ఆనం దోత్సవాలతో ముగిశాయి. సంక్రాం తి పండుగ సందర్భంగా మూడు రోజులపాటు ప్రజలు భోగి పండుగ మకర సంక్రాంతి పండుగ, కనుమ పండుగలను ఆనందోత్సవాలతో జరుపుకున్నారు. పేద సాదా ధనికా అనే భేదం లేకుండా గృహాలు పిండి వంటలు ఘుమఘుమలతో నిండిపోయాయి .దూర ప్రాంతాల నుంచి వచ్చిన బంధువులతో గ్రామాలు కళకళలాడాయి. సంక్రాంతి పండుగను పురస్కరించుకొని పలు గ్రామాలలో పలు రకాల ఆటల పోటీలు నిర్వహించి విజేతలు బహుమతులు పంపిణీ చేశారు. కనుమ పండుగ సందర్భంగా బుధవారం సాయంత్రం ఆలయాల నిర్వాహకులు ఉత్సవ విగ్రహాలతో ఊరేగింపుగా గ్రామాల వెలుపలకు వెళ్లి పారువేట కార్యక్రమాలను నిర్వహించారు .ఆ సందర్భంగా నిర్వహించిన పరుగు పందెం పోటీలలో విజేతలుగా నిలిచిన యువకులకు బహుమతులు అందించి అభినందించారు .అనంతరం దేవత మూర్తులతో అలంకరించిన వాహనాలతో గ్రామోత్సవం నిర్వహించారు. ఆ సందర్భంగా ప్రజలు దేవతామూర్తులకు కాయ కర్పూరం సమర్పించి తమ మొక్కులను తీర్చుకున్నారు. సంక్రాంతి సందర్భంగా మూడు రోజులపాటు గ్రామాలలో సందడి వాతావరణం నెలకొన్నది .అయితే బుధవారం సాయంత్రం నుంచి బంధుగణం తిరిగి వెళ్లేందుకు సమాయత్తం కావడంతో గ్రామాలు కళావిహీనంగా మారాయి. అయితే ఈ సంవత్సరం వర్షాభావ పరిస్థితులు, తుఫానుల ప్రభావంతో పంటలు చేతికి అందకపోవటంతో రైతులలో సంక్రాంతి ఉత్సాహం కనిపించలేదు.

# అయ్యప్ప స్వామి దేవాలయంలో మకర జ్యోతి దర్శనం

## ఆలయమంతా శరణు ఘోషతో మారు మోగింది









**పెద్ద దోర్నాల, పెన్ పవర్ 15**

శ్రీ హరిహర అయ్యప్ప స్వామి దేవాలయంలో ఆలయంలో మకర సంక్రాంతి సందర్భంగా ఆలయ కమిటీ ఆధ్వర్యంలో నిర్వహించిన శబరిమలైలో ఈ విధంగా మకరజ్యోతి భక్తులకు దర్శనమిస్తుందో అలాగే అయ్యప్ప స్వామి దేవాలయంలో మంగళవారం ఈ సందర్భంగా ఆలయ స్థల దాతలు బొగ్గరపు చంద్రశేఖర్ మణికంఠ. బొగ్గరపు రమేష్. బొగ్గరపు శేషగిరి. ఆలయ అర్చకులు పి మల్లికార్జున శర్మ అయ్యప్ప స్వామి ప్రత్యేక పూజలు నిర్వహించిన అనంతరం శబరిమల మకర జ్యోతి భక్తులకు దర్శనం ఇచ్చిన అనంతరం శ్రీ హరి హర పుత్ర అయ్యప్ప స్వామి దేవాలయంలోకర్పూర మకర జ్యోతిని వెలిగించారు. అనంతరం ఆలయమంతా స్వామి శరణం అయ్యప్ప శరణం స్వామియే శరణమయ్యప్ప అంటూ శరణు ఘోష మారుమోగింది. ఆలయమంతా విద్యుత్ దీపాలతో అందంగా అలంకరించారు. ఈ సందర్భంగా అయ్యప్ప స్వామి పంచలోహ విగ్రహానికి గుడి చుట్టూ మూడుసార్లు తిరుగుతూ స్వామి శరణం అయ్యప్ప శరణం స్వామియే శరణం అయ్యప్ప భక్తులు పాటలు పాడుకుంటూ. అనంతరం టాక్టర్ పై ప్రతిష్టించి ప్రత్యేకంగా పూలమాలలతో అందంగా అలంకరించారు అనంతరం గ్రామ పూరవీధులలో ఊరేగింపుతో ఆలయ కమిటీ ఆధ్వర్యంలో నిర్వహించారు. ఆలయ గురు స్వాములు పొట్టి. సాంబ శివరావు. కమ్మ. వెంకటేశ్వర్లు అలియాస్ పెద్ద పండు. మాల అయ్యప్ప వేసిన స్వాములు 41 రోజులు పాటు నిష్ట నియమాలు పాటించి అనంతరం శబరిమల యాత్ర బయలుదేరారు ఈ కార్యక్రమంలో ఆలయ కమిటీ సభ్యులు రావిక్రింది. రామారావు. గురిజేపల్లి. శ్రీనివాసాచారి. బొగ్గరపు మణిశ్వర్ .చల్లా వెంకట సుబ్బారావు. చిట్యాల. వేణుగోపాల్ రెడ్డి. అయ్యప్పభక్తులు మహిళలు భారీ సంఖ్యలో పాల్గొన్నారు.

## పోలేరమ్మకు తెల్లవారుజాము నుంచి అభిషేకాలు







**దొనకొండ జనవరి 15 పెన్ పవర్**

మండల కేంద్రంలో అంబేద్కర్ బొమ్మ సర్కిల్లో శ్రీ ఆనందాశ్రమంలో ఘనంగా సంక్రాంతి కనుమ పూజ కార్యక్రమం నిర్వహించారు ముందుగా ఆశ్రమ ఉత్తర ద్వారం ప్రక్కనే వేంచేసియున్న ఆశ్రమ పోలేరమ్మకు తెల్లవారుజాము నుంచి అభిషేకాలు కుంకుమ పూజలు సోడా శోపచార పూజలు నిర్వహించి చద్ది నైవేద్యాల సమర్పించి హారతులు ఇచ్చారు తదనంతరం గోశాలను గోవులకి గోపూజ నిర్వహించారు ప్రతి ఇంటా ఉండాలని ఆవు ఆనందంగా ఉండాలని ప్రతి ఒక్కరు గోవును పెంచాలని అలా కుదరని వారు గోశాలకు వెళ్లి గోవులకు గ్రాసం దాన సమర్పించి గోపూజ చేయాలని శ్రీ భైరవ స్వామి తెలియజేశారు.

## అర్ధవీడు మండలంలో వైభవంగా సంక్రాంతి పండుగ




**అర్ధవీడు, పెన్ పవర్, జనవరి 15**

అర్ధవీడు మండలంలో సంక్రాంతి వేడుకలు ఘనంగా నిర్వహించారు. మన సంస్కృతి , సంప్రదాయాలను చాటే సంక్రాంతి ని ప్రజలు భక్తి శ్రద్ధలతో మంగళవారం జరుపుకున్నారు. ఉత్తరాయణంకు స్వాగతం పలికారు. ప్రతి కుటుంబంలో ఆనందం వెల్లివిరిసాయి. వీధుల్లో ఇండ్ల ముంగిట మహిళలు పోటీపడి రంగవల్లులు తీర్చిదిద్దారు. భోగభాగ్యాలతో భోగిని, సిరి సంపదలతో సంక్రాంతిని, కనువిందుగా కనుమని జరుపుకున్నారు. దేవాలయాలన్ని భక్తులతో కిట కిటలాడాయి. తెలుగుదనం ఉట్టిపడేలా సాంప్రదాయ దుస్తులు ధరించి ఆలయాల్లో భగవంతుని దర్శించి ప్రత్యేక పూజలు నిర్వహించారు.

## ఘనంగా ధనుర్మాస ముగింపు ఉత్సవాలు



**పుల్లల చెరువు పెన్ పవర్ జనవరి 15**


పుల్లల చెరువు మండల కేంద్రం రామాలయంలో మంగళవారం ధనుర్మాస ముగింపు ఉత్సవాలు ఘనంగా నిర్వహించారు. ధరున్మాసం సందర్భంగా గ్రామ పురవీధుల్లో బ్రహ్మ ముహూర్తంలో నామ సంకీర్తనతో ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ఆలయ అర్చకులు శేష బట్ట అనంతా చార్యులు, భరద్వాజ శాస్త్రి మాట్లాడుతూ కార్తీక మాసం ముగిసిన తరువాత రోజు నుంచి ధనుర్మాసం ప్రారంభం అవుతుందని శ్రీ మహా విష్ణువుకు ఈ మాసం అత్యంత ప్రత్యేకం అయినదనీ వారు అన్నారు. గ్రామ ప్రజలు అందరు సుఖ సంతోషాలతో ఉండాలని కోరుకుంటూ స్వామిని పూజిస్తూ ప్రతి నిత్యం వేకువ జామునుంచే స్వామిని ఆరాధిస్తూ గ్రామంలోని ప్రతి వీధిలో స్వామివారి నామాలు, ప్రతిరోజు తిరుప్పావై ప్రవచనాలు పద్యాలు పాడుతూ భక్తులు నగరసంకీర్తన కార్యక్రమం చేపట్టరు. సంక్రాంతి పండుగ రోజున దక్షిణాయన కాలం పూర్తి అయ్యి ఉత్తరాయణ కాలం ప్రారంభం అవుతుంది. అదే రోజు ధనుర్మాసం కూడా పూర్తి అవుతుంది. శ్రీరాముని రూపంలో ఉన్న శ్రీమహావిష్ణువుని గ్రామంలో ఊరేగించారు. అనంతరం స్వామివారికి ప్రత్యేక అభిషేకాలు నిర్వహించి పూజలు చేసి స్వామిని అలంకరణ చేశారు. గోపవరపు సత్యనారాయణ నూతనంగా స్వామివారి పల్లకి ఏర్పాటు చేశారు. ఈ కార్యక్రమంలో ఆలయ ధర్మకర్త కొర్లకుంట జానకి రఘు,కమిటీ సభ్యులు గోపవరపు వెంకట గురునాథం,ఉప్పల హనుమంతరావు,వడ్లమాను సుబ్రహ్మణచారి,గుంటూరు శ్రీనివాసరావు చారి,గజ్వేల్లి భాస్కర్,గాజులపల్లి కృష్ణయ్య , గోపవరపు బాలా హనుమంతరవు, గజ్వేల్లి శ్రీనివాసరావు, కొండలు, సుబ్బారావు, ఆర్మీ బుజ్జి, ముద్దా లక్ష్మీనారాయణ,కుడుములు సుందర్రావు,గ్రామస్థులు పాల్గొన్నారు.

## దోర్నాల విక్టరీ టీం ఘనవిజయం

**పెద్ద దోర్నాల పెన్ పవర్ జనవరి 15**

యర్రగొండపాలెం నియోజకవర్గ క్రికెట్ టోర్నమెంట్ లో యర్రగొండపాలెం శాసనసభ్యులు శ్రీ తాటిపర్తి చంద్రశేఖర్ గారి ఆధ్వర్యంలో జరుగుతున్న వైఎస్.ఆర్ క్రికెట్ టోర్నమెంట్ లో బుధవారం జరిగిన ఐదవ మ్యాచ్ లో దోర్నాల విక్టరీ టీం మొదట బ్యాటింగ్ లో 52 పరుగులు చేసి తన అద్భుతమైన బౌలింగ్ తో పుల్లలచెరువు మండలం వెంకటరెడ్డి పల్లి టీం ను 34 పరుగులతో కట్టడి చేసి 18 పరుగులతో తేడా తో దోర్నాల విక్టరీ టీం ఘన విజయం సాధించింది. ఈ కార్యక్రమంలో వైఎస్ఆర్సిపి మండల కన్వీనర్ గంటా వెంకటరమణారెడ్డి టీం సభ్యులు టీం అభిమానులు తదితరులు పాల్గొన్నారు.





# సంక్రాంతి పండగ సందర్భంగా ముగ్గుల పోటీలు









**దొనకొండ జనవరి 15 పెన్ పవర్**

మండల కేంద్రంలో అడ్డ రోడ్డు సెంటర్లో సంక్రాంతి సందర్భంగా విజయ ఆంజనేయస్వామి దేవాలయం ఆలయ ధర్మకర్త సిరిగిరెడ్డి బాలిరెడ్డి ఆధ్వర్యంలో ఘనంగా ముగ్గులు పోటీలు నిర్వహించారు. ఈ ముగ్గుల పోటీల్లో వివిధ గ్రామాల నుండి132 మంది పాల్గొనగా మొదటి బహుమతి కుట్టు మిషన్ అన్నా రెడ్డి వెంకటేశ్వ రెడ్డి సాయి లికిత. వినుకొండ ప్రథమ బహుమతి గెలువగావరికి అందజేశారు. రెండవ బహుమతి డాక్టర్ బెల్లంకొండ షెమిల్ గ్రైండర్ బహూకరించగా కైవసం చేసుకున్న టి. నిహారిక దొనకొండ వారికీఅందించడం జరిగింది మూడవ బహుమతి డ్రెస్సింగ్ టేబుల్ బత్తుల బ్రహ్మయ్య ఎర్రబాలెం బహూకరించగా దొనకొండ పీ బిందు కైవసం చేసుకొనగా అందించడం జరిగింది. నాలుగో బహుమతి మిక్సీ అచ్యుత శ్రీధర్ స్పాన్సర్ చేయగా డి వసుంధర నరసింహనాయునిపాలెం గెలుచుకోవడం జరిగింది. ఐదవ బహుమతి కుక్కర్ అబ్దుల్ సాదిక్ స్పాన్సర్ చేయగా కే. కావేరి దొనకొండ గెల్చుకోవటం జరిగింది. ముగ్గుల పోటీలో పాల్గొన్న ప్రతి ఒక్కరికి కన్సిలేషన్ ప్రైసులుగా స్టీల్ బిందెలు చీరలు అందించడం జరిగింది. ఈ కార్యక్రమంలో ముఖ్య అతిథులుగా వెన్నా సుశీల మార్కాపురం. మచ్చు రమణ, వినుకొండ. దొనకొండ ఎస్సై. కే విజయ్ కుమార్, పాల్గొన్నారు. ఈ కార్యక్రమానికి వినుకొండ దర్శి పొదిలి మండలంలోని పలు పల్లెల నుంచి మహిళలు అధిక సంఖ్యలో పాల్గొన్నారు ఆలయ ధర్మకర్త శిరిగిరెడ్డి బాలి రెడ్డి వచ్చిన భక్తులందరికీ అన్న వితరణ చేయటం జరిగింది. ఈ కార్యక్రమంలో పలు గ్రామాల నుంచి వచ్చినటువంటి మహిళా మల్లు ఎంతో ఆనందముతో ఈ యొక్క కార్యక్రమంలో పాల్గొని ఆనందాన్ని పొందామని చెప్పి తెలియపరిచారు.